నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## సునీతా విలియమ్స్

భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ అత్యధిక సమయం స్పేస్‌వాక్ నిర్వహించిన మహిళా వ్యోమగామిగా రికార్డు సృష్టించారు. ఆమె జనవరి 30 నాటికి 62 గంటల 6 నిమిషాలు స్పేస్‌వాక్ చేశారు. సునీత, బుచ్ విల్‌మోర్ అనే మరో వ్యోమగామితో కలిసి 8 రోజుల యాత్ర కోసం గతేడాది జూన్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్‌ఎస్) వెళ్లారు. వ్యోమనౌకలో సాంకేతిక సమస్య తలెత్తడంతో నాటి నుంచి వారు అక్కడే చిక్కుకున్నారు. జనవరి 30న ఐఎస్‌ఎస్ వెలుపలికి వచ్చిన వీరు కొన్ని మరమ్మతులు నిర్వహించారు. 5 గంటల 26 నిమిషాలు ఇది సాగింది. సునీతకు ఇది 9వ స్పేస్‌వాక్ కాగా.. విల్‌మోర్‌కు ఐదోది. 62 గంటల 6 నిమిషాలు సునీత ఈ స్పేస్‌వాక్‌లో పాల్గొన్నారు. దీంతో నాసా మహిళా వ్యోమగామి పెగ్గీ విట్సన్ పేరిట ఉన్న రికార్డును ఆమె తిరగరాశారు. పెగ్గీ 60 గంటల 21 నిమిషాలు స్పేస్‌వాక్ చేశారు.

# మకర రేఖపై సూర్యకిరణాలు నిటారుగా పడే రోజు?

పోటీపరీక్షల ప్రత్యేకం
జాగ్రఫీ

1. టండ్రా ప్రాంతం?
   1) ధ్రువ ప్రాంతంలో ఖండాల దక్షిణ భాగాలు
   2) భూమధ్య రేఖకు ఇరువైపులా గల ప్రాంతాలు
   3) ధ్రువ ప్రాంతంలో ఖండాల ఉత్తర భాగాలు
   4) ఖండాల తూర్పు, పశ్చిమ భాగాలు
2. టండ్రా అంటే అర్థం?
   1) చాలా వేడిగా ఉండే ప్రాంతం
   2) మితంగా ఉండే ప్రాంతం
   3) చాలా చలిగా ఉండే ప్రాంతం
   4) కవోష్ణ ప్రాంతం
3. టండ్రాలో చలికాలం గల నెలలు?
   1) సెప్టెంబర్–నవంబర్ 2) అక్టోబర్–ఫిబ్రవరి
   3) నవంబర్–జనవరి 4) డిసెంబర్–ఫిబ్రవరి
4. టండ్రాలో ఏ కాలం నిర్జీవంగా, నిర్మానుష్యంగా ఉంటుంది?
   1) వేసవికాలం 2) చలికాలం
   3) వసంతకాలం 4) పైవన్నీ
5. టండ్రాలో సూర్యుడు అసలు అస్తమించని కాలం?
   1) జూన్ నుంచి ఆగస్ట్ వరకు
   2) మార్చి నుంచి మే వరకు
   3) నవంబర్ నుంచి జనవరి వరకు
   4) మే నుంచి జూలై వరకు
6. పర్మాఫ్రాస్ట్ అంటే?
   1) శాశ్వతంగా గడ్డకట్టుకుపోవడం
   2) తాత్కాలికంగా గడ్డకట్టుకుపోవడం
   3) మంచుకొండలు 4) మంచు బూట్ల వ్యక్తి
7. ఎస్కిమో అంటే?
   1) చాలా చలిగా ఉండే ప్రాంతం
   2) మూలవాసులు లేదా స్థానిక ప్రజలు
   3) మంచు బూట్ల వ్యక్తి 4) అల్యూయిట్
8. ఎస్కిమోలలో గల ప్రధాన బృందాలు?
   1) 5 2) 4 3) 3 4) 2
9. అల్యూయిట్ అనేది?
   1) ఎస్కిమో బృందాల్లో ఒకటి
   2) ఎస్కిమోల దుస్తుల రకం
   3) ఎస్కిమోలు వేటాడే సాధనం
   4) ఎస్కిమోల భాషల్లో ఒకటి
10. బేరింగ్ జలసంధి వేరు చేసే ఖండాలు?



   1) ఆఫ్రికా, ఆసియా
   2) ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా
   3) ఆసియా, ఉత్తర అమెరికా
   4) ఆసియా, యూరప్
11. హార్పూన్ ఒక ....
   1) ఆయుధం 2) కుక్కలు లాగే బండ్లు
   3) ఎస్కిమోల భాష 4) బృందం
12. ఎస్కిమోలు నీటిలో ఉపయోగించే పడవ?
   1) ఇన్యూయిట్ 2) ఉమియాక్స్
   3) హార్పూన్ 4) స్లెడ్జ్
13. ఎస్కిమోల ఆహారంలో అరుదుగా గల రకం?
   1) కొవ్వు 2) చేపలు
   3) కూరగాయలు 4) మాంసం
14. ఇగ్లూ అంటే అర్థం?
   1) ఆశ్రయం 2) మంచు బూట్ల వ్యక్తి
   3) ఆశ్రమం
   4) భూమి, ఆకాశం కలిసినట్లు అనిపించే ప్రదేశం
15. ఎస్కిమోల ఇంటి ప్రవేశ ద్వారం ఎలా ఉంటుంది?
   1) నేలమట్టం కంటే ఎగువకు
   2) నేలమట్టం కంటే దిగువకు
   3) నేలమట్టానికి సమానంగా
   4) సువిశాలంగా ఎగువకు
16. 'ముక్‌లుక్'లు అంటే?
   1) ఎస్కిమోలు వాడే కోట్లు
   2) ఎస్కిమోలు వాడే టోపీలు
   3) ఎస్కిమోలు వాడే బూట్లు
   4) ఎస్కిమోలు వాడే పర్కాలు
17. ఎస్కిమోలు నమ్మే అతీతశక్తిని ఏ విధంగా పిలుస్తారు?
   1) టాబూ 2) వైకింగ్
   3) శిల 4) ముక్‌లుక్
18. టాబూ అంటే?
   1) నిషిద్ధమైంది 2) ఆమోదయోగ్యమైంది
   3) ఆత్మ 4) అతీత శక్తి
19. ఎస్కిమోల ఆచారాలను నిర్వహించేవారు?
   1) సెడ్నా 2) షమాన్లు
   3) కయాక్ 4) కమాన్లు
20. ఎస్కిమోలు మొదటిగా చూసిన బయటివారు?
   1) ఇన్యుయిట్ 2) యుపిక్
   3) వైకింగ్‌లు 4) అల్యుపిక్
21. వృద్ధి, పతనం అంటే?
   1) మాంసాహారం ఎక్కువగా తినడం
   2) ఎస్కిమోలు, బయటివాళ్ల మధ్య సంబంధం
   3) ఎస్కిమోల జనన, మరణ ఆచారాలు
   4) ఎస్కిమోలు, లోపలి వాళ్ల మధ్య సంబంధం
22. ఐస్‌లాండ్ వారితో ఎస్కిమోల సంబంధాలు ఏ మధ్య కాలంలో కొనసాగాయి?
   1) 1400–1600 2) 1600–1800
   3) 1200–1400 4) 1500–1700
23. టండ్రా ప్రాంతానికి సరిహద్దు?
   1) అంటార్కిటికా వలయం 2) ఆర్కిటిక్ వలయం
   3) కర్కట రేఖ 4) దక్షిణ ధ్రువం
24. టండ్రా ప్రాంతంలో వేసవిలో సూర్యుడు 24 గంటలు ఉన్నప్పటికీ ఉష్ణోగ్రత పెద్దగా పెరగకపోవడానికి కారణం?
   1) మంచు వల్ల
   2) సూర్యుడు క్షితిజం లేదా దిగ్మండలం వద్దే ఉండటం
   3) 1, 2 4) ఏదీకాదు
25. టండ్రా ప్రాంతంలో చెట్లు ఉండవు. ఎందువల్ల?
   1) గాలులు వేగంగా వీయడం
   2) నేల గడ్డ కట్టడం వల్ల
   3) మంచు కురవడం వల్ల
   4) వర్షాలు లేకపోవడం వల్ల
26. ఎస్కిమో భాషలో ఇన్యుయిట్ అంటే?
   1) ప్రజలు 2) మూలవాసులు
   3) మంచు మనిషి 4) 1, 2
27. ఎస్కిమోలకు సంబంధించి సరికానిది?
   1) ఎస్కిమోల పూర్వీకులు సైబీరియన్లు
   2) ఎస్కిమోల అధిక జనాభా గ్రీన్‌లాండ్‌లో ఉంది
   3) ఎస్కిమోలు అంటార్కిటికాలో విస్తరించి ఉన్నారు
   4) వీరు శీతాకాలంలో సీల్, వాల్‌రస్‌లను వేసవిలో కారిబౌ జంతువులను వేటాడుతారు
28. ఎస్కిమోలకు సంబంధించిన వ్యాఖ్యలను జతపర్చండి?
   1. ఎస్కిమోల వస్త్రాలు ఎ. పర్కాలు
   2. ఎస్కిమోల బూట్లు బి. ముక్‌లుక్‌లు
   3. ఎస్కిమోల ఇళ్లు సి. ఇగ్లూ
   4. ఎస్కిమోల పడవలు డి. ఉమియాక్, కాయక్
   1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
   2) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
   3) 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
   4) 1–ఎ, 2–డి, 3–సి, 4–బి
29. ఎస్కిమోల విస్తరణలో లేని ప్రదేశం?
   1) సైబీరియా 2) అలస్కా
   3) గ్రీన్‌లాండ్ 4) హవాయి ద్వీపాలు
30. ఎస్కిమోలు ఆరాధించేది?
   1) సెడ్నా దేవత 2) శిల అనే అతీత శక్తి
   3) పూర్వీకుల ఆత్మలు 4) పైవన్నీ
31. 1728 నాటికి సైబీరియా, ఉత్తర అలస్కాలో ఎస్కిమోలను కలిసిన వారు?
   1) రష్యన్లు 2) యూరోపియన్లు
   3) అమెరికన్లు 4) జర్మన్‌లు
32. ఏ సంవత్సరాల తరువాత ఆర్కిటిక్ ప్రాంతంలో యూరోపియన్లు సంవత్సరం పొడవునా నివసించారు?
   1) 1900 2) 1700 3) 1800 4) 1600

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1–3, | 2–3, | 3–3, | 4–2, | 5–4, |
| 6–1, | 7–3, | 8–4, | 9–4, | 10–3, |
| 11–1, | 12–2, | 13–3, | 14–1, | 15–2, |
| 16–3, | 17–3, | 18–1, | 19–2, | 20–3, |
| 21–2, | 22–3, | 23–2, | 24–2, | 25–2, |
| 26–4, | 27–3, | 28–1, | 29–4, | 30–4, |
| 31–1, | 32–3 | | | |

---

1. అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం?
   1) జపాన్ 2) ఇంగ్లండ్
   3) నార్వే 4) థాయ్‌లాండ్
2. భూమధ్య రేఖకు మొత్తం ఉత్తరాన ఉన్న ఖండం?
   1) ఆఫ్రికా 2) ఐరోపా
   3) ఆసియా 4) ఆస్ట్రేలియా
3. భూమధ్య రేఖకు మొత్తం దక్షిణాన ఉన్న ఖండం?
   1) దక్షిణ అమెరికా 2) ఆఫ్రికా
   3) ఆసియా 4) ఆస్ట్రేలియా
4. భూమధ్య రేఖకు ఇరువైపులా విస్తరించిన ఖండం?
   1) అంటార్కిటికా 2) ఆస్ట్రేలియా
   3) ఉత్తర అమెరికా 4) ఆఫ్రికా
5. భూమధ్య రేఖకు ఉత్తరాన ఉన్న దేశం కానిది?
   1) దక్షిణాఫ్రికా 2) మెక్సికో
   3) భారతదేశం 4) బ్రిటన్
6. భూమిపై కాలాల క్రమాన్ని ప్రభావితం చేయని అంశం?
   1) భూ భ్రమణం
   2) భూమి అక్షం వొంపు కలిగి ఉండటం
   3) భూ పరిభ్రమణం
   4) ఖండాలు, మహాసముద్రాల విస్తరణ
7. అక్షం అంటే?
   1) సూర్యుడు చుట్టూ భూమి తిరిగే దారి
   2) భూమికి సమాంతరంగా గీసే వృత్తం
   3) ఉత్తర ధ్రువాన్ని, దక్షిణ ధ్రువాన్ని కలుపుతూ గీసే అర్ధవృత్తం
   4) ఉత్తర ధ్రువాన్ని, దక్షిణ ధ్రువాన్ని కలుపుతూ భూ నాభి గుండా గీసే ఊహారేఖ
8. భూ భ్రమణ దిశ?
   1) తూర్పు నుంచి పడమర
   2) ఉత్తరం నుంచి దక్షిణం
   3) పడమర నుంచి తూర్పు
   4) దక్షిణం నుంచి ఉత్తరం
9. భూ పరిభ్రమణానికి పట్టే సమయం?
   1) 365 రోజుల 5.54 గంటలు 2) 24 గంటలు
   3) 365 రోజుల 5.56 గంటలు 4) 365 రోజులు
10. భూమి అక్షం?
   1) $66\ 1/2^0$ వంగి ఉంది 2) $23\ 1/2^0$ వంగి ఉంది
   3) $90^0$ కోణంలో కక్ష్యా తలంపై ఉంటుంది
   4) వంగి ఉండి, సంవత్సరమంతా ఒకే వైపునకు ఉండదు
11. ఉత్తరార్ధ గోళంలో వేసవి కాలం ఏర్పడే రోజు?
   1) డిసెంబర్ 22 2) సెప్టెంబర్ 23
   3) మార్చి 21 4) జూన్ 21
12. అక్ష ధ్రువత్వం అంటే?
   1) భూమి అక్షం ఎల్లప్పుడూ ధ్రువ నక్షత్రాన్ని చూపించడం
   2) రాత్రివేళల్లో దక్షిణాన ధ్రువ నక్షత్రాన్ని చూడటం
   3) భూమి అక్షం ఎల్లప్పుడూ ఒకే వైపునకు ఉండకపోవడం
   4) భూమి అక్షం అప్పుడప్పుడు ధ్రువ నక్షత్రం వైపు ఉండటం
13. ఉత్తర, దక్షిణ ధ్రువాల వైపు వెళ్తున్నకొద్ది సూర్యకిరణాలు పడే కోణం?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) స్థిరంగా ఉంటుంది 4) నిటారుగా ఉంటుంది
14. కర్కట రేఖపై సూర్యకిరణాలు నిటారుగా పడే రోజు?
   1) జూలై 21 2) మార్చి 21
   3) జూన్ 21 4) సెప్టెంబర్ 23
15. మకర రేఖపై సూర్యకిరణాలు నిటారుగా పడే రోజు?
   1) మార్చి 21 2) సెప్టెంబర్ 23
   3) జూన్ 21 4) డిసెంబర్ 22
16. విషవత్తులు అంటే?
   1) జూన్ 21, డిసెంబర్ 22న పగలు, రాత్రి సమానంగా ఉండటం
   2) డిసెంబర్ 22న సూర్యుడు మకర రేఖపై నిటారుగా పడటం
   3) మార్చి 21న, సెప్టెంబర్ 23న ప్రపంచమంతా పగలు, రాత్రి సమానంగా ఉండటం
   4) జూన్ 21న సూర్యుడు కర్కట రేఖపై నిటారుగా పడటం

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1–3, | 2–2, | 3–4, | 4–4, | 5–1, |
| 6–4, | 7–4, | 8–3, | 9–3, | 10–2, |
| 11–4, | 12–1, | 13–1, | 14–3, | 15–4, |
| 16–3. | | | | |

1. భూమికి ఒక నమూనా?
   1) చిత్రం 2) పటం 3) సౌర కుటుంబం 4) గ్లోబు
2. భూమి ఏ భాగంలో నొక్కుకుపోయినట్లు ఉంటుంది?
   1) భూమధ్య రేఖ 2) కర్కట రేఖ
   3) ధ్రువాల 4) మధ్య భాగం
3. కొలంబస్ ఏ దేశానికి చెందిన అన్వేషకుడు?
   1) పోర్చుగల్ 2) ఇటలీ
   3) స్పెయిన్ 4) బ్రిటన్
4. భూమి భ్రమణం?
   1) పడమర -> తూర్పునకు
   2) ఉత్తరం -> దక్షిణానికి
   3) తూర్పు -> పడమరకు 4) దక్షిణం -> ఉత్తరానికి
5. ఉత్తర ధ్రువం నుంచి దక్షిణ ధ్రువం వరకు భూ నాభి గుండా గీసే ఊహా రేఖ?
   1) కక్ష్య 2) అక్షం
   3) భ్రమణం 4) పరిభ్రమణం
6. భారతదేశానికి సంబంధించి సరైనది?
   1) దక్షిణార్ధ గోళంలో ఉండటం
   2) పశ్చిమార్ధగోళంలో ఉండటం
   3) ఉత్తరార్ధ, పూర్వార్ధ గోళాల్లో ఉండటం
   4) పశ్చిమార్ధ, దక్షిణార్ధ గోళాల్లో ఉండటం
7. అక్షాంశాలకు సంబంధించి సరైనది?
   1) సమాన పొడవును కలిగి ఉంటాయి
   2) సమాంతరాలు కావు
   3) సమాన పొడవును కలిగి ఉండవు
   4) ధ్రువాలను కలిపే ఊహారేఖ
8. అంతర్జాతీయ దినరేఖగా పిలిచేది?
   1) $180^0$ రేఖాంశం 2) గ్రీనిచ్ రేఖాంశం
   3) భూమధ్య రేఖ 4) అయనరేఖలు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1–4, | 2–3, | 3–2, | 4–1, | 5–2, |
| 6–3, | 7–3, | 8–1. | | |

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్
9966330068

